క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

సోంపేట: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ 33/11 కేవీ లైన్ విద్యుత్ కేంద్రంలో శుక్రవారం మరమ్మతులు నిర్వహించనున్న దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సోంపేట, పరిసర ఫీడర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ ఎ.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మందస: మండలంలోని వీరగున్నమ్మపురం పంచాయతీ పరిధిలో ఉన్న కేజీబీవీలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 4, 8వ తరగతిలో ఒకటి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంఎల్‌టీ గ్రూపులో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20వ తేదీలోగా అర్హులైన విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 88857 76149, 93465 39494 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని మాణిక్యపురం కేంద్రంగా పనిచేస్తున్న అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వి.జల్లుపుట్టుగలో అనారోగ్యంతో బాధపడుతున్న గణపతి మజ్జి(కుదొరా)కి అండగా నిలిచింది. పనులు చేయలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమాచారం తెసుకొని అతనికి రూ.4000 ఆర్థిక సాయం గురువారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక నేడు

టెక్కలి: మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో 2021–22 సంవత్సరానికి జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో బి.హరిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ప్రజావేదిక నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

'ఆర్థిక పురోగతి సాధించాలి'



సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

టెక్కలి: స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న సాయంతో ఆర్థిక పురోగతి సాధించాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో–ఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు సూచించారు. మూడో విడత వైఎస్సార్ ఆసరాకు సంబంధించి గురువారం పట్టణంలో పలు స్వయం సహాయక సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాలతో జీవనోపాధిని మెరుగు పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జి.నారాయణరావు, సిబ్బంది నాగమణి, పద్మ, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు



పారిశుద్ధ్య పనులు చేపడుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని నువ్వలరేవులో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని కూడళ్లు, బస్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలిగించారు. పనులను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు

ఇచ్ఛాపురం రూరల్: మండలం, మున్సిపాలిటీలోని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించడం జరిగిందని ఎంఈవో కురమాన అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాలకు చెందినవారు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు ఈ అవకాశం వర్తిస్తుందన్నారు. ఏప్రిల్ 10వ తేదీలోగా cse.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి

టెక్కలి: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐటీయూ, కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి కార్యక్రమాలను పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.షణ్ముఖరావు, యు.లక్ష్మణరావు, యు.దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఎ.జనార్దన్, విజయమూర్తి, నారాయణ, మన్మథరావు, సురేష్, ఉదయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని పొత్తంగి–సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ అమరవీరుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. హెచ్‌ఎం సీహెచ్ విశ్వనాథం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిస్టు సోమనాథ్, సింహాచలపతి, నగిరి కరుణాకర్, గవ్వ భీమారావు, తుంబేశ్వరచౌదరి, తనూజ, జయలలిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

భగత్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

కవిటి: స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ సేవలు చిరస్మరణీయమని హెచ్‌ఎం మురపాల జగన్ అన్నారు. మండలంలోని కొత్త కొజ్జీరియా ఉన్నత పాఠశాలలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంతబొమ్మాళి: దేశం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకమని హెచ్‌ఎం టి.వి.రమణమూర్తి అన్నారు. మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.కామరాజు, ఆదికేశవరెడ్డి, ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, బి.తాతారావు, ఉమాశంకర్, కొన్ని త్రినాథరావు, బాడాన రాజు, వెంకటరెడ్డి, ఎర్రయ్య, లక్ష్మణరావు, తవిటిరెడ్డి, గోపాలరెడ్డి, రమణమ్మ, ఉమాదేవి, నాగమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పలాస: భగత్‌సింగ్‌కు జోహార్లు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



కాశీబుగ్గ: మామిడిపల్లిలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పలాస: దేశం కోసం అతిచిన్న వయస్సులో ప్రాణత్యాగాలు చేసిన వీరులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు అన్నారు. మండలంలోని బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా కార్మికవర్గ పతాకాన్ని తామాడ సన్యాసిరావు ఆవిష్కరించారు. అనంతరం బొడ్డపాడు యువజన సంఘం పతాకాన్ని ఆ సంఘం అధ్యక్షుడు తెలుకల గణేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పోతనపల్లి సుందరమ్మ, బి.వరాలమ్మ, యువజన సంఘం నాయకులు మద్దిల కైలాస్, మద్దిల నారాయణ, పోతనపల్లి అప్పారావు, పోతనపల్లి కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ మద్దిల రామారావు, కుత్తుం దుష్యంత్, గేదెల జగదీష్, పోతనపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస మండలంలోని మామిడిపల్లి గ్రామంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, సార సోమేశ్వరరావు, జోగారావు, ఎర్రయ్య, జగన్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాశీబుగ్గ సీఐటీయూ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నెయ్యిల గణపతిరావు, నాయకులు బత్తిని ఒంకారం, ఎస్.ఢిల్లేశ్వరి, జన్ని భాగ్యలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మద్దిల వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కాశీబుగ్గలో కార్యక్రమాలు నిర్వహించారు.



టెక్కలి: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు



కవిటి: కొత్త కొజ్జీరియాలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



మందస: అమరవీరులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

- డ్వామా పీడీ చిట్టిరాజు

నందిగాం: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. 2021–22 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో 987 పనులకు ఖర్చు చేసిన రూ.16.18 కోట్లకు సామాజిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ సంహాద్రి ఆధ్వర్యంలో 7గురు డీఆర్‌పీలు గ్రామ పంచాయతీల్లో తాము గుర్తించిన అంశాలను సభలో చదివి వినిపించారు. మండల పరిధిలో మొక్కలు 50 శాతమే బతికి ఉండడం, పని ప్రదేశంలో కొన్నిచోట్ల నేమ్ బోర్డులు పెట్టకపోవడం గుర్తించినట్లు తెలియజేశారు. దీంతో నాటిన మొక్కలన్నీ బతికేలా సంరక్షించాలని, పని ప్రదేశంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేసి ఫొటోలు అందజేయాలని పీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, ఏపీడీ మురళీ కృష్ణ, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, ఏపీవో నాగరాజు, ఈసీలు ప్రకాష్, హరినాథ్, జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, క్లస్టర్ టీఏ సురేష్, విజిలెన్స్ హెచ్‌ఆర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మండపల్లి సెక్టారులో స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. మిల్లెట్‌లు చిన్న విత్తనాల సమూహమని, ఇవి ఆరోగ్యానికి ఎక్కువగా మేలు చేస్తాయని తెలియజేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.జ్యోతి, బర్రి నరసమ్మ, జి.జ్యోతి, ఎం.జ్యోతి, సీఎఫ్ కాళ్ల దేవకి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్యక్రమం నేడు

పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం రూరల్, అర్బన్, కవిటి, కంచిలి మండలాలకు సంబంధించి చిరుధాన్యాలు–23 ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు సీడీపీవో పురాణం నాగరాణి తెలిపారు. గురువారం ఆమె ఏసీడీపీవో వై.లావణ్యతో కలసి విలేకరుతో మాట్లాడారు. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని తామాడపేట గ్రామంలో వెలుగు జీడి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, ది యంగ్ స్టార్ హెల్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన జొన్నలు, కొర్రలు, సజ్జలు, సాములు, రాగులు, మినుములు, ఉలవలు తదితర పంటలను సాగు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు మహిళ సభ్యులు, సేవా సంఘ సభ్యులు ప్రకాశ్, కాంతమ్మ, తామాడ లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు ఉగాది కానుక



వలంటీర్లకు దుస్తులు అందజేస్తున్న కౌన్సిలర్ ఉమా తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 12వ వార్డు సచివాలయ వలంటీర్లకు ఆ వార్డు కౌన్సిలర్ పోతనపల్లి ఉమా ఉగాది కానుకగా నూతన వస్త్రాలను గురువారం అందజేశారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పోతనపల్లి హరిప్రసాద్‌తో కలిసి ఆరుగురు మహిళా వలంటీర్లు, నలుగురు పురుష వలంటీర్లకు చీరలు, షర్టులు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

టెక్కలి: విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెన్నై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్.కృష్ణమూర్తి సూచించారు. స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 5జీ, 6జీ టెక్నాలజీలో భాగంగా 'రీసెంట్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్‌వైర్ లెస్ కమ్యూనికేషన్' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మన దేశంలో 5జీ, 6జీ టెక్నాలజీ ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పటికీ, యూరప్ దేశాల్లో గణనీయమైన అభివృద్ధిలో ఉందన్నారు. ఇటువంటి టెక్నాలజీ విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సదస్సులో కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ఈసీఈ హెచ్‌వోడీ బి.రామారావు, విద్యాంజలి నోడల్ అధికారి ఎస్.భాస్కర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

వజ్రపుకొత్తూరు రూరల్: అకాల వర్షాల ప్రభావంతో మండలంలోని ధర్మపురం వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. అయితే ఆ సమయంలో వాహనాల రాకపోకలు, స్థానికుల సంచారం లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది విద్యుత్ తీగలను సరి చేశారు.

టమాటా పంట పరిశీలన



టమాటా పంటను పరిశీలిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు

సోంపేట: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని జింకిభద్ర గ్రామ పరిధిలో నష్టపోయిన టమాటా పంటను ఎంపీపీ నిమ్మన దాసు ఉద్యానశాఖ యంత్రాంగంతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు వచ్చే తెగుళ్లను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నరసింహమూర్తి, ఉద్యానశాఖ అధికారి పి.మాధవీలత, వైఎస్సార్‌సీపీ నేత తామాడ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ సాహుకారి జాని, వార్డ్ మెంబర్స్ పెద్దకోట అనంత్, తామాడ దిలీప్, తెలుకల బాబూరావు, తామాడ బాలరాజు, ఆనంద్, తామాడ కామేష్, పాపారావు, కాతారు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాల అభివృద్ధి

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాల అభివృద్ధి జరుగుతోందని సర్పంచ్ లింగాల సంధ్య అన్నారు. మండలంలోని మోట్టూరు పంచాయతీ పరిధి ఒంకులూరు గ్రామ సీసీ రోడ్డు నుంచి మోట్టూరుకు వెళ్లే మర్రిచెట్టు వరకు రూ.3.85 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు కృషితో పంచాయతీని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కొండాపు సురేఖ, వైఎస్సార్‌సీపీ నాయకులు జోగి అప్పారావు, సండుపల్లి మోహన్‌రావు, లండ రాజేశ్వరి, మద్దు సావిత్రి, అదిబలిజ సంఘ అధ్యక్షుడు లండ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గుంటు వల్లభరావు, నేతాజీ, జగన్నాథం, చీకటి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ నర్తు సేవలు కీలకం



కవిటి: నర్తు రామారావు దంపతులను సత్కరిస్తున్న కె.కపాసుకుద్ది గ్రామస్తులు



ఇచ్ఛాపురం రూరల్: ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులను సత్కరిస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ నర్తు రామారావు సేవలు కీలకమని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని టి.బరంపురం సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, అరకభద్ర, బిర్లంగి గ్రామ సచివాలయాల కన్వీనర్లు తిప్పన ధనుంజయరెడ్డి, రంగాల జానికిరామ్‌రెడ్డి, మశాకపురం నాయకుడు దూపాన నారాయణలు ఎమ్మెల్సీ నర్తు రామారావును గురువారం కలిసి సత్కరించారు.

పార్టీ బలోపేతానికి కృషి

కవిటి: గ్రామస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు సూచించారు. మండలంలోని కె.కపాసుకుద్దిలో రామలింగేశ్వరస్వామిని గురువారం ఆయన దర్శించుకున్నారు. ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కాయ దమయంతి, తడక పార్వతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, బెందాళం జయప్రకాష్, పి.చంద్రశేఖర్, పి.జయరాం, ధర్మారావు, పులకల శ్రీరాములు, పాతిన చంద్రశేఖరం, తోట ధర్మరాజు, కీలు శేఖర్, కె.భీమసేన్, బి.రమేష్‌నాయుడు, పాతిన వెంకటరావు, పండి సత్యనారాయణ, పండి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఆర్థికాభివృద్ధికి ఆసరా



మాట్లాడుతున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: డ్వాక్రా మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడో విడత వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల చేయనున్నారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని టి.బరపురం గ్రామంలో డ్వాక్రా మహిళలతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

కంటి ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

కంచిలి: కంటి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ షీలా తంగరాజన్ సూచించారు. మండల కేంద్రంలోని జేఎంజే ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపరచాలి

నందిగాం: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రజలను చైతన్యపరచాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో సర్పంచ్ జడ్యాడ రమణమ్మ ఆధ్యక్షతన, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి ఆధ్వర్యంలో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా వారం రోజుల పాటు ఏడు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులకు శిక్షణనిచ్చే శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్యాడ జయరాం, పోలాకి మోహనరావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో ర్యాలీ

టెక్కలి: పట్టణంలో హాత్ సే హాత్ జోడో ర్యాలీని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది ఆంధ్రావీధిలో ఇంటింటా కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి.పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

నందిగాం: మండలంలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తి సూచించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంఈవో నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారం చూపాలి

కోటబొమ్మాళి: సచివాలయాలకు వస్తున్న అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు ఆదేశించారు. మండలంలోని చీపుర్లపాడు, వాంద్రాడ సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆయనతో పాటు డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ, ఎంపీడీవో కె.పణీంద్రకుమార్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

కంచిలి: యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఎస్.చిరంజీవి సూచించారు. మండలంలోని ఎస్ఆర్‌సీ పురం, మఠం సరియాపల్లి గ్రామాల్లో పోలీసు టీం స్ఫూర్తి కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు డి.బలరాం తదత రులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నీరు అందించేందుకు బహుదా నదిలో చేపడుతున్న నేల బావి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి గురువారం పరిశీలించారు. ఆమెతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఇన్‌చార్జి ఏఈ కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక సంతోష్, నీలాపు ఢిల్లీ తదితరులు ఉన్నారు.

ఎరిత్రో పోయిటిన్ ఇంజక్షన్ల పంపిణీ నేడు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి డయాలసిస్ కేంద్రంలో నాగార్జున కంపెనీ వారు అందిస్తున్న ఎరిత్రో పోయిటిన్ ఇంజక్షన్లు శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు ఆస్పత్రి వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశాయి. అవసరమైన కిడ్నీ రోగులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్వచ్ఛ సంకల్పంతో పారిశుద్ధ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలను ప్రభుత్వం చేపట్టనుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ ఆవరణలో జగనన్న స్వచ్ఛ సంకల్పం వర్క్‌షాపును గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీడీవోలు కె.రామారావు, చల్లా శ్రీనివాసరెడ్డి, జిల్లా డీపీఆర్‌సీ ప్రతినిధి రాజు, మండల కో–ఆర్డినేటర్ శాంతకుమారి, ఈవోపీఆర్డీలు బి.రాజేశ్వరరావు, విజయలక్ష్మి, సర్పంచ్‌లు డి.బ్రహ్మానందం, పి.ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కాశీబుగ్గ: పలాస జూనియర్ సివిల్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. ప్రస్తుత అధ్యక్షుడు తాండ్ర మురళి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో నూతన అధ్యక్షునిగా ఎన్.విశ్వేశ్వర పట్నాయక్, వైస్ ప్రెసిడెంట్‌గా ఫయాజ్ అహ్మద్, సెక్రటరీగా పిండి వెంకట్రావు, జాయింట్ సెక్రటరీగా జీఎంఎస్ అనిల్‌రాజ్, ట్రెజరర్‌గా వాకాడ రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు